




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 15 జూలై 2025 పేజీలు 11


### విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారానికి
## కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

కొత్తూరు 4వ వార్డులో 100కెవి ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి



కొత్తూరు, మేజర్ న్యూస్ ( జూలై 14): తెలంగాణలో విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నదని షాద్ నగర్ ఎమ్మెల్యే , రాష్ట్రప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోనీ 4వ వార్డులో గల వింటేజ్ కాలనీ లో సోమవారం 100 కెవి నూతన ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ముఖ్య అతిధిగా హాజరై ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం విద్యుత్ సమస్యలన్నింటికి శాశ్వత పరిష్కార దిశగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య, వైస్ చైర్మన్ డోలీ రవీందర్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కౌన్సిలర్ సొమ్లు నాయక్, కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, నాయకులు ఎమ్మే సత్యనారాయణ, ఇందురీ శ్రీను తేజా తదితరులు పాల్గొన్నారు.

## దశలవారీగా ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తాం...



### మంత్రి కొండ సురేఖ

పరిగి, మేజర్ న్యూస్ (జూలై 14)ఃదశలవారీగా ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మరియు అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. పరిగి పట్టణంలో సోమవారం బోనాల పండుగను పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే, డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని,రాష్ట్ర శ్రేయస్సు కోసం ప్రత్యేకంగా హారతులు సమర్పించారు. అనంతరం పరిగి పట్టణంలోని బహార్ పేట్ ఖిఅ కాలనీలో ఎమ్మెల్యే గారి నిధులు రూ.5 లక్షలతో పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి,అదేవిధంగా ఃఅ కాలనీలో ఎమ్మెల్యే గారి నిధులు రూ.5 లక్షలతో మైసమ్మ తల్లి గుడి నిర్మాణానికి మరియు ఖిఅ కాలనీలో ఎమ్మెల్యే గారి నిధులు రూ.5 లక్షలతో శ్రీ సీతారామాలయ కళ్యాణ మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే రాం మోహన్ రెడ్డి తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి కొండా సురేఖ మాట్లాడుతూ,..ఆలయాల అభివృద్ధి కోసం దశలవారీగా కార్యాచరణ చేపడతామని, ఆలయాల సుందరీకరణ , సౌకర్యాల పెంపుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ చొరవతో పరిగి నియోజకవర్గంలోని 8 ఆలయాలకు మొదటి విడతలో రూ.1కోటి 14.50లక్షలు మంజూరు చేయడం జరిగిందని పేర్కొనారు. గత ప్రభుత్వం ఆధ్యాత్మిక ప్రాధాన్యతను విస్మరించి, ఆలయాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసింది. మిగతా 2లో

## అధికారులకు పట్టని ప్రజావాణి ఎందుకు ?

– జాడలేని విద్యుత్, ఆరోగ్య , వ్యవసాయ అధికారులు




పెద్దేముల్ ప్రజా పాల్గోన్న ఆర కోర అధికారులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 14)ః ప్రతి సోమవారం మండల కేంద్రంలో జరుగు ప్రజా వాణీ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పాల్గోన్నాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలున్న పలు శాఖల అధికారులు అసలుకే పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా విద్యుత్, ఆరోగ్య, ఇరిగేషన్, ఆర్ఆండ్బీ ,విధ్య, అటవి శాఖతో పాటు పలు శాఖల అధికారులు జాడ లేకుండా పోయారు. మిగతా 2లో

## తెలంగాణలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

-కాంగ్రెస్ పాలనలో విసుగుచెందిన ప్రజలు

-మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



చేవెళ్ల, మేజర్నూ ్యస్ (జూలై 14) ః కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మిగతా 2లో

## కాలనీ రోడ్డు కబ్జా..!

- దర్జాగా ఫెన్సింగ్
- రోడ్డు పైనే బోరు, చెట్లను నాటిన అక్రమణదారు
- ప్రజావాణిలో కలెక్టర్ మను చౌదరికి ఫిర్యాదు చేసిన బాధితులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (జూలై 14):మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం తూంకుంట గ్రామ రెవెన్యూ పరిధిలో కాలనీ రోడ్డుపై అక్రమంగా ఫెన్సింగ్ వేసి, బోరు వేసి చెట్లు నాటి ఆక్రమించుకున్న ఘటన కలకలం రేపుతోంది. బాధితులు సోమవారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి ఫిర్యాదు చేశారు. మిగతా 2లో

# దశలవారీగా ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తాం...





**మొదటిపేజీ తరువాయి...** గ్రామాల్లోని అనేక ఆలయాలు నిర్వహణ లేకుండా నిర్లక్ష్యంగా మిగిలిపోయాయి. రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం ఆలయాల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల విశ్వాసానికి కేంద్ర బిందువైన ఆలయాలను అభివృద్ధి చేయడం మన బాధ్యత అని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ మాట్లాడుతూ,... గతంలో దేవాలయాల పట్ల నిర్లక్ష్య ధోరణి ఉండేదని కానీ ప్రజా ప్రభుత్వం ఆదర్శంగా నిలిచి, గ్రామాల ఆధ్యాత్మిక వాతావరణాన్ని పునరుద్ధరించేందుకు కృషి చేస్తోందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఆలయాలు అభివృద్ధి చేయాలని సంకల్పించామని పేర్కొన్నారు.

★పచ్చని తెలంగాణే లక్ష్యంగా వన మహోత్సవం...

పరిగి పట్టణంలోని శ్రీనివాస నగర్ కాలనీలో అటవీశాఖ అధికారులు నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి శ్రీమతి కొండా సురేఖ, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చద నాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు . వన మహోత్సవం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. సరైన సమయంలో వర్షాలు పడాలన్న వాతావరణం సమతుల్యం ఉండాలన్న మొక్కలు కాపాడాలన్నారు ప్రభుత్వం ఇంటింటికీ మొక్కల పెంపకం కార్యక్రమం చేపడుతుందని మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్,మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, అధికారులు, బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ ఉపాధ్యక్షులు ఎజాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగడ్డ పల్లి గోపాల్, జరుపుల శ్రీనివాస్,చిన్న నర్సింలు,దండు అశోక్,అనెం ఆంజనేయులు,తౌరియా నాయక్, సర్వర్, వెంకటేష్,భాస్కర్ రెడ్డి,నస్కల్ వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు జగన్, రామకృష్ణారెడ్డి, రవి కాంత్ రెడ్డి,అన్వర్,గణేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు పట్టని ప్రజావాణి ఎందుకు ?

**మొదటిపేజీ తరువాయి...** కాగ రెవెన్యూ, వ్యవసాయతో పాటు పలు శాఖల అధికారులు నామ మాత్రంగా అప్పు డప్పుడు హాజరవుతున్నారని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.పలు ఆంశాల పై పిర్యాదులు చేయాలన్న పలు శాఖల అధికారులు లేక ఎంపీడీఓ లేదా, ఉపాధి పీఓ, ఏపీలకు అందచేయ వలసి వస్తుందని అంటున్నారు.కాగ ఇప్పటి వరకు విద్యుత్‌తో పాటు పెంక్షన్‌లపై పిర్యాదులు చేసిన నేటి వరకు ఒక్కటి అమలు కాలేదని పెద్దేముల్, నాగులపల్లి, జనగాంతో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. ముఖ్యంగా పంట పోలాల్లో విద్యుత్ వైర్లు వ్రేలాడటం, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద ఫీజులు సక్రమంగా లేక కరెంటు కట్ కావడంతో పాటు పలు సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్న తమ గోడు ఎవరికి చెప్పాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. అంతేగాకుండా పలు శాఖల అధికారులు ఇష్టం వచ్చినట్లు వస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ప్రజా వాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గోనేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. సోమవారం జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రతన్‌సింగ్, ఉపాధి ఏపిఓ నర్సిములు, అంగన్‌వాడీ సుప్పవైజర్ సునిత, ఏపీఓ బాలయ్యతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# తెలంగాణలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



**మొదటిపేజీ తరువాయి...** మండల పరిధిలోని ముడిమ్యాల, రేగడిఘనాపూర్ గ్రామాల్లోని కాంగ్రెస్, బీజేపీ పార్టీల పెద్ద ఎత్తున్న సోమవారం నాయకులు కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారు మాధవరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, గోనె సాయికిరణ్‌రెడ్డి, కావలి రమేష్, రాజు, సురేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కాంగ్రెస్, బీజేపీ పార్టీల మీద ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. 17నెలల కాంగ్రెస్‌పాలనలో ప్రజలు విసుగు చెందారని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం పోవడంతో బీఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున్న చేరుతున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మరోసారి తెలంగాణలో అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ దేశమోళ్ల ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, సీనియర్ నాయకులు గోనె కరుణాకర్‌రెడ్డి, వంగా శ్రీధర్, శేరి రాజు, ఆరీఫ్, గోనె రాహుల్‌రెడ్డి, గోనె రాఘవేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నరహరిరెడ్డి, శివారెడ్డి, ప్రభాకర్, మండల కార్యదర్శి నరేందర్‌రెడ్డి, నాయకులు వనం మహేందర్‌రెడ్డి, గుడెన్నోళ్ల మాణిక్యం, జైపాల్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి, వెంకటేశ్‌ముదిరాజ్, కృష్ణ, మహేందర్, మండల యూత్ అధ్యక్షులు తొంట చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# కాలనీ రోడ్డు కబ్జా..!

**మొదటిపేజీ తరువాయి...** వివరాల్లోకి వెళితే%ొ%తూకుంట గ్రామంలోని సర్వే నంబర్లు 286, 332లలోని 8 ఎకరాల 4 గుంటల భూమిలో 2017లో ఓ ప్రైవేట్ వెంచర్ ప్రారంభమైంది. ఇందులో 133 ప్లాట్లు విక్రయించగా, కొందరు ప్రభుత్వ అనుమతులతో ఇండ్లను నిర్మించుకున్నారు. కాలనీవాసులు 'రెడ్డి అసోసియేషన్' పేరిట ఓ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారు. అయితే ఇటీవల తూకుంట మున్సిపాలిటీ పరిధిలో భూముల ధరలు భారీగా పెరగడంతో, భూ యాజమానులు, వెంచర్ నిర్వాహకుల మధ్య వివాదం చెలరేగింది.

ఈ నేపథ్యంలో అప్పట్లో లే అవుట్ లో రోడ్డుగా చూపిన స్థలాన్ని గూడూరి సత్తిరెడ్డి అనే వ్యక్తి అక్రమంగా ఫెన్సింగ్ వేసి ఆక్రమించాడు. అంతేకాకుండా అదే రోడ్డుపై బోరు వేసి చెట్లు నాటి స్థలాన్ని తన స్వంతంగా మలచుకునే ప్రయత్నం చేస్తున్నాడు. దీనిపై రెడ్డి అసోసియేషన్ సభ్యులు కోర్టును ఆశ్రయించగా, కోర్టు అసోసియేషన్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అయినా, సత్తిరెడ్డి కోర్టు ఆదేశాలను ఖాతరు చేయకుండా రోడ్డు నుంచి తొలగిపోకుండా కొనసాగుతున్నాడు.

పోలీసులకు ఫిర్యాదు %-% స్పందనలేక

రోడ్డుపై అక్రమాన్ని నిరోధించేందుకు కాలనీవాసులు శామీర్ పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు వాపోతున్నారు.

కలెక్టర్ దృష్టికి సమస్య

ఈ ఘటనపై న్యాయం చేయాలని కోరుతూ బాధితులు సోమవారం మేడ్చల్ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతి పత్రం సమర్పించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో రెడ్డి అసోసియేషన్ కమిటీ సభ్యులు గుడిపాటి రత్నాకర్ రెడ్డి, ఎన్. శుభ్ కుమార్, బోయిళ్ల పోలి రెడ్డి, ఎం. రామ్ యాదవ్, కె. వెంకట రమణ, పి. హనుమంతరావు, ఎం.డి. మినహాజుద్దీన్, కిందిగిరి రమేష్, సింగిరెడ్డి శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

"రోడ్డుకు న్యాయం చేయండి"

కాలనీవాసులు తమకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని రోడ్డు ప్రజలకు తిరిగి అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.

## కురుమ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం

- మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య
- ప్రతి గ్రామంలో కురుమ సంఘం కమిటీలను ఏర్పాటు చేస్తాం
- కొత్తపల్లి కురుమ సంఘం అధ్యక్షుడిగా ఒగ్గు విష్ణువర్ధన్



శంకరపల్లి మేజర్ న్యూస్ (జూలై 14) కురుమల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య అన్నారు. సోమవారం రోజున శంకర్పల్లి మండలంలోని కొత్తపల్లి కురుమ సంఘం కార్యవర్గాన్ని నియమించారు. కొత్తపల్లి కురుమ సంఘం అధ్యక్షుడిగా ఒగ్గు విష్ణువర్ధన్, ఉపాధ్యక్షుడిగా ఒగ్గు ప్రశాంత్, సోమని కుమారును మండల అధ్యక్షుడు బండమీది వెంకటయ్య, ఉపాధ్యక్షులు మోత్కుపల్లి అశోక్ సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో కురుమ సంఘం కమిటీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎన్నికైన ప్రతి ఒక్క సంఘం నాయకులు కురుమల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. కురుమలు రాజకీయాలలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రావి ర్యల లో ఎస్ సి కాలనీ లో బోరు మోటర్ ను బిగించిన దాత నిలయ్యా

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:14): రావిర్యల గ్రామములో ఎస్ సి కాలనీ లో తీవ్ర తాగునీటి ఎద్దడిని చూసి మనసు చలించి ఆ గ్రా మానికి చెందిన ధీమా నిలయా ఆదివారం నాడు బోరు బావి త్రవ్వించారు. ఈ రోజు సోమవారం నాడు ఉదయం షాద్ నగర్ లో బోరు మోటారును తన స్వంత డబ్బుతో కర్చు తో కొనుగోలు చేసి గ్రామంలోని ఎస్ సి కాలనీ లో బోరు మొటారును బిగించారు. ఆ కాలనీ ఎస్ సి లు ధీమా నిలయ్యను, స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివకుమార్, మాజీ సర్పంచ్ చెన్నయ్య, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్ రామకృష్ణ , కావాలి ఆంజనేయులు, తాజొద్ధి న్ , జపర్, రామయ్య, జగన్ సుధాకర్, రాజు, మహేశ్, చేంద్రయ్యా, రవి, కృష్ణ, శ్రీ శ్రీలామ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 14):ఆషాడ మాస బోనాల సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలపూర్, సాయి నగర్ లో ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారి తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని భాను, సన్నీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉత్సవాలలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టిపిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి భక్తులకు అభివాదం పలికారు. అమ్మవారి తొట్టెల ఊరేగింపు ఉత్సవాలను డప్పు చప్పుళ్ల మధ్య, జానపద కళాకారులచే ఆ ప్రాంతమంతా భక్తి భావంతో మారుమ్రోగిందని అన్నారు. అమ్మవారి ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన యువతను అమరేందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో బాను ప్రసాద్, సన్నీ, రాజు, రాజేష్ రాగూర్, వినయ్, రాహుల్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారన్నారు.

# పేద ప్రజల కలల్ని నిజం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

★మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్





ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై, 14):పేద ప్రజల కలల్ని నిజం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్షమని మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ఘట్కేసర్‌లో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా సుధీర్ రెడ్డి, వజ్రేశ్ యాదవ్ పాల్గొని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ తో కలిసి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మున్సిపల్ లోని పలు వార్డులలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద సొంతింటి కలల్ని నెరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, డక్కి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకూరి మచ్చేందర్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ సగ్గు అనిత, నాయకులు కొంతం అంజిరెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి, ముల్లి జంగయ్య యాదవ్, ఉల్లి ఆంజనేయులు యాదవ్, దేవేందర్ ముదిరాజ్, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



శామీర్ పేట,మేజర్ న్యూస్(జులై14):నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని శామీర్ పేట ఏఈ జె. రాఘవేందర్ రావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 33/11 కెవి శామీర్ పేట సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి డి ఎం సి మరమ్మతుల కారణంగా గోదాముల ప్రాంతము, గ్రీన్ ల్యాండ్స్,అరికెల గూడెం ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు, 11 కెవి అంజన ఫీడర్ మరమ్మత్తుల కారణంగా మల్లన్న కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, శుభ గృహ, తురుకోని కుంట, దేవి విహార్ ప్రాంతాలలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

# విద్యార్థులు సివిల్ ఇంజనీరింగ్ రంగంలో అవకాశాలు పెంపొందించుకోవాడానికి నైపుణ్యత ఎంతో అవసరం

★ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ బి.రైమల్





ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జులై 14) : సివిల్ ఇంజనీరింగ్ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవడానికి విద్యార్థులు ప్రాజెక్ట్ నిర్వాహణతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యత ఎంతో అవసరమని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ బి.రైమల్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి ఘణపూర్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు గెస్ట్ టాక్ సోమవారం నిర్వహించారు. ఈ మేరకు ఆయన ప్రాజెక్ట్ నిర్వాహణతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ ప్రాముఖ్యత, ప్రభుత్వ ప్రాజెక్టుల ప్రాసెసేలపై విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రీనాథ్ కాష్యప్ లు రైమల్‌కు జ్ఞానిపకను బహుకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు, ఆధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన విద్యార్థులు

కనీస వసతులు కల్పించాలని రాజీవ్ రహదారిపై బైఠాయించిన విద్యార్థులు





శామీర్ పేట,మేజర్ న్యూస్(జులై14): తమకు కనీస సౌకర్యాలు కల్పించాలని మేడ్చల్ జిల్లా అలియాబాద్ పురపాలక సంఘం తుర్కపల్లి గ్రామంలోని కూకట్పల్లి బ్రాంచ్ కు చెందిన మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల కళాశాల పాఠశాల విద్యార్థులు సోమవారం మెరుపు ధర్నా నిర్వహించారు. పాఠశాల కళాశాల విద్యార్థులు ప్రిన్సిపల్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ హాస్టల్ నుండి రాజీవ్ రహదారి వరకు నినాదాలు చేస్తూ రాజీవ్ రహదారిపై బైఠాయించారు. అనంతరం హాస్టల్ గేటు వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ...కళాశాల, పాఠశాలలో కనీస అవసరాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తాము స్నానం చేయడానికి కనీసం సరిపడ బాత్ రూమ్ లు కూడా లేవన్నారు. తినే ఆహారం సరిగ్గా లేదని, నీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస సౌకర్యాలు కల్పించాలని ఉపాధ్యాయులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న దురుసుగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 500 మంది విద్యార్థులకు కలిపి మొత్తం రెండు బాత్రూంలే ఉన్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నామని అన్నారు. గ్రౌండ్ వాటర్ తగ్గిపోవడం వల్లనే నీటి సమస్య: ప్రిన్సిపల్ షీలా గత ఏడాది వరకు ఎలాంటి సమస్యలు లేవని ఈ సంవత్సరం మాత్రం బియ్యం, గ్రౌండ్ వాటర్ తగ్గడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని ప్రిన్సిపల్ షీలా చెప్పారు. కొన్ని బాత్రూంలకు మరమ్మతులు జరుగుతున్నాయని అన్నారు. ఈ సమస్యలపై ఉన్నత అధికారులకు ఇప్పటికే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం





దోమ, మేజర్‌న్యూస్ (జులై 14)ః దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామానికి చెందిన బోయ సుధాకర్, పిల్లి లావణ్య అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు.వీరికి సీఎం సహాయనిధి ద్వారా సుధాకర్ కు 60,000 వేలు లావణ్య కు16,000 వేలు చెక్కును పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం ముఖ్యమంత్రి సహాయనిది నుంచి అందజేశారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులు పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య, సి. శ్రీనివాస్, మజ్జిగ వెంకటయ్య, కావాలి లక్ష్మయ్య, పిల్లి మురళి కృష్ణ, కొత్త అంజయ్య,చాపల వెంకటయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక పునరావాస పథకానికి దరఖాస్తులు ఆహ్వానం

**ఈ నెల 31 చివరి గడువు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జులై 14): ఆర్థిక సంవత్సరం 2025%-%2026 కు సంబంధించి ఆర్థిక పునరావాస పథకం కింద అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి (ఇంచార్జీ ) శారద అన్నారు. దరఖాస్తులు ఈ నెల 14 నుంచి 31వరకు పంపుకోవచ్చునీ, దరఖాస్తు చేసుకోదలచిన వారు %www.tgobmms.com% అనే అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు అని కూడా ఆమె వెల్లడించారు.మరిన్ని వివరాలకు అభ్యర్థులు జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించవచ్చు.

# పురాతన ఇల్లు కూలుస్తుండగా బయటపడ్డ గుప్తనిధులు

★బూచన్‌పల్లిలో ఘటన



మర్పల్లి,మేజర్‌న్యూస్ (జులై14)ః మర్పల్లి మండలంలోని బూచన్ పల్లి గ్రామంలో పురాతన ఇల్లు కూలుస్తుండగా గుప్త నిధులు బయటపడ్డట్లు వాటిని స్వాదీనం చేసుకుని తహాశిల్ధార్ పురుశోత్తం వద్ద డిపాజిట్టు చేసినట్లు మర్పల్లి యస్.ఐగఫార్ పేర్కోన్నారు. మర్పల్లి మండలంలోని బూచన్‌పల్లి గ్రామానికి చెందిన లక్ష్మాపూరం జనార్ధన్‌రెడ్డి అనే రైతు తన పురాతన ఇల్లు కూల్చి కొత్త ఇల్లు నిర్మించికుందామని శనివారం జేసిబి సాయంతో పాత ఇంటిని కూలుస్తుండగా అకస్మాత్తుగా ఇంటి ఎదురుగుండగా గూడులో నుండి 1.కిలో230 గ్రాముల వెండి అభరానాలు రెండు కాళ్ళపట్టీలు,ఓ వెండి డాబు లాంటిది బయటపడ్డట్లు తమకు సమాచారం రావడంతో వెంటనే సంఘటన స్థలానికి వెళ్ళి విచారించగా వారు వాస్తవం చెప్పి వాటిని తమకు అప్పగించినట్లు యస్.ఐ తెలిపారు వాటిని సోమవారం నాడు తహాశిల్దార్ పురుశోత్తం ముందు డిపాజిట్ చేసినట్లు ఆయన తెలిపారు.

# రోడ్ల మరమ్మతులు,వీధిలైట్ల కల్పనకు కృషి చేయండి

## మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన సబితా ఇంద్రారెడ్డి కాలనీ ప్రజలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 14):జల్ పల్లి మున్సిపాలిటీ, సబితా ఇంద్రారెడ్డి కాలనీలో ఈ నెల 20న బోనాల పండుగ నిర్వహిస్తున్నామని, కాలనీలో రోడ్ల మరమ్మత్తులకు, వీధిలైట్ల కల్పనకు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కాలనీ ప్రజలు కోరారు. ఈ మేరకు సోమవారం జల్ పల్లి బిఆర్ఎస్ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, కాలనీ నాయకులు నాగభూషణం, బలగం సిద్దు, స్థానిక ప్రజలతో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ సబితా ఇంద్రారెడ్డి కాలనీలో రోడ్లు గుంతలుగా మారడంతో స్థానిక ప్రజల ప్రయాణానికి ఇబ్బందిగా మారిందన్నారు. అలాగే కాలనీలో వీధిలైట్లు లేక రాత్రి సమయంలో మహిళలు బయటికి వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. వచ్చే ఆదివారం కాలనీలో బోనాల ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, కనీసం పండుగను దృష్టిలో ఉంచుకొని కాలనీలో రోడ్లకు మరమ్మత్తులు చేసి, వీధిలైట్ల కల్పనకు కృషి చేయాలని కమిషనర్ ను కోరారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ సబితా ఇంద్రారెడ్డి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబు నాయక్, విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్ నాయక్, భాస శంకర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుకు గురైన బాధితుడికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ పరామర్శ

▶▶ మెరుగైన వైద్యం అందించి బిల్లుల్లో రాయితి ఇవ్వాలని ఆసుపత్రి వర్గాలను కోరిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి

▶▶ కుటుంబీకులకు మనోధైర్యం కల్పించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేత

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 14): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన బుర్రి రాములు ఈనెల 10న తన వ్యవసాయ పొలంలో పనిచేస్తుండగా పాము కాటుకు గురయ్యాడు. ఈ మేరకు కుటుంబీకులు వెంటనే హైద్రాబాద్‌కు తరలించగా మన్నెగూడ మహానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి సోమవారం మహానియా ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న బుర్రి రాములును పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నట్లు యూత్ కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన బుర్రి రాములుకు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని, ఆసుపత్రి బిల్లులో రాయితి ఇవ్వాలని ఏఎమ్‌సి మాజీ చైర్మన్ మహానియా ఆసుపత్రి వైద్యులను కోరడం జరిగిందని వివరించారు. అనంతరం బాధితుడి భార్య బుర్రి చంద్రమ్మ, కుమారుడు బుర్రి పోచయ్యలకు మనోధైర్యం కల్పించి వైద్య ఖర్చుల నిమిత్తం ఏఎమ్‌సి మాజీ చైర్మన్ కిషన్‌రెడ్డి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు దుర్గాప్రసాద్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా రాములు ఆరోగ్య పరిస్థితి నిలకడ ఉన్నందున రెండు, మూడు రోజుల్లో డిశ్చార్జ్ చేయవచ్చని ఆసుపత్రి వైద్యులు బికెఆర్‌కు వివరించినట్లు దుర్గాప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు.



# ఔషధ మొక్కలతో ఆరోగ్య ప్రయోజనాలు : ప్రిన్సిపల్ విష్ణుప్రియ




కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 14): ఔషధ మొక్కలతో ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని ప్రిన్సిపల్ విష్ణుప్రియ అన్నారు. సీజీఆర్ సంస్థ ఆధ్వర్యంలోతెలంగాణ ఆదర్శ పాఠశాల ఆవరణలో 20 రకాల ఔషధ మొక్కలు నాటారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యూకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ సంయుకగా నిర్వహిస్తున్న (ఎఫ్) యంగ్ ఎర్త్ అండర్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో సీజీఆర్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రజినీకాంత్ ఆధ్వర్యంలో ఔషధ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... ఔషధ మొక్కలకు భారత దేశం పట్టినిల్లని ప్రపంచాని వైద్యాన్ని ఔషదాన్ని పరిచయం చేసిన గొప్ప దేశమని తెలిపారు. ప్రతి దినచర్యలో భాగంగా ఔషధ మొక్కలు భాగం కావాలని తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులకు వివరించడంతో మెడిసిన్ గార్డెన్ ఎంతగానే ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గురురాజరెడ్డి, పుష్పలత, శ్రీనివాస్ చారీ, సురేష్, కొండల్ రావు, దామోదర్, వెంకట్ రమణ, జ్యోతి, సునిత, శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ మల్లు రవి జన్మదిన వేడుకలు




ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 14) నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి పుట్టినరోజు వేడుకలను సోమవారం పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత,వైఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, మంగ్లీ రాములు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు ,అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం మున్సిపాలిటీ పారిశుద్ధ్య మహిళ సిబ్బందికి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్, మానయ్య, శ్రీనివాస్ రెడ్డి, దావ ధనుంజయ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు వస్పుల శ్రీశైలం, తాళ్ల రవీందర్, కృష్ణా నాయక్, ప్రసాద్, ఖాదర్ ఖాద్రి, ఖలీల్, ఖాదర్, ఎం. రాములు, నేనావత్ రవీందర్ నాయక్, వి. శ్రీకాంత్, ఎన్ కృష్ణా నాయక్, కాలె మల్లయ్య, షాబుద్దీన్, కరీం, రహీం, సురేష్, మహేష్, ఫరీద్, గౌస్, హరిలాల్, రఫీ, పులికంటి మైసయ్య, శ్రీను, లక్పతి నాయక్, హీర నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# యువత క్రీడల్లో కేంద్రం ప్రోత్సాహం ఉంటుంది

## ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్





శంషాబాద్ మేజర్ న్యూస్ (జూలై 14) : కెలేగా యువ జీతేగా భారత్ కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లిలో శంషాబాద్ మండల్ ప్రీమియర్ లీగ్ డాక్టర్ అబ్దుల్ కలాం కప్ రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు బాతుకు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా టోర్నమెంట్ ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత క్రీడల్లో రాణించాలి అందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేలేగా యువ జీతేగా భారత్ కార్యక్రమంతో దేశవ్యాప్తంగా ఎంతో మంది యువతకు క్రీడా స్ఫూర్తిని ఇస్తుందని అన్నారు. శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఇక్కడ నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ గొప్పగా ఉంటుంది యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లారెడ్డి, ప్రేంరాజ్ యాదవ్ తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డి.ఈ. సంజయ్‌కుమార్‌కి సత్కారం..



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 14)ః మణికొండ మున్సిపల్ లోని ఏ.ఈ. సంజయ్‌కుమార్ డిప్యూటి ఇంజనీర్‌గా పదవికి పదోన్నతి లభించిన సందర్భంగా సోమవారం మణికొండ మున్సిపల్‌లోని మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ యాలల నరేష్, మార్కెట్ కమిటి డైరెక్టర్ కుమార్ పాల్గొని శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటి ఇంజనీర్‌గా తన సేవలను మంచి గుర్తింపు రావాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 14):నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పహాడీ షరీఫ్ ఏఈ ఎల్ వి సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీరామ కాలనీ 11కేవి ఫీడర్ లో మరమత్తుల కారణంగా ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 12:30 వరకు శ్రీరామ కాలనీ, రిలయన్స్ కాలనీ, కెనరా బ్యాంక్, శ్రీరామ కాలనీ బస్ స్టాప్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయఁబడఁతఁంద న్నారఁ. మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు మామిడిపల్లి 11కేవి ఫీడర్ లో మరమత్తుల కారణంగా మామిడిపల్లి గ్రామం, అలీ గూడా, మంచు టౌన్షిప్,777 లైన్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం సందర్భంగా స్థానిక ప్రజలు సహకరించాలని ఏఈ సత్యనారాయణ కోరారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి నృత్యకళా నీరాజనం

## కూచిపూడి అరంగేట్రంతో ఆకట్టుకున్న దమ్మాయిగూడకు చెందిన సిరి నిహిత



కీసర, మేజర్ న్యూస్ (జూలై 14):కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నాడు నిర్వహించిన నృత్య కార్యక్రమం కళాభిమానులను ఆకట్టుకుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని శ్రీ అర్ధనారీశ్వర కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిండిన కళా సమర్పణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దమ్మాయిగూడకు చెందిన యువ నర్తకి సిరి నిహిత, గురువు జి. రాణి ప్రియ శిక్షణలో కూచిపూడి శైలిలో తన ప్రతిభను ప్రదర్శించి, ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ ప్రదర్శన ఆధ్యాత్మికతకు శాస్త్రీయ కళను మేళవించిన ప్రత్యేక నృత్యార్పణగా నిలిచింది. 40 మంది కళాకారిణుల భావభరిత ప్రదర్శనలు:

ఈ నాట్యోత్సవంలో 40 మంది నృత్య కళాకారిణులు భాగస్వామ్యం వహించారు. గణపతి కౌతవం, శివ తాండవం, కాళికా స్తుతి వంటి నాట్యాంశాలను అనుభూతితో ఆవిష్కరించిన ఈ యువ నర్తకులు వారి అభినయ నైపుణ్యం, లయబద్ధ కదలికలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఒక్కొక్క ప్రదర్శన పూర్తయ్యే సరికి కరతాళధ్వనులు హాల్‌ను సందడిగా మార్చాయి.

అతిధుల సందడి %-% అభినందనల జల్లు

ఈ కార్యక్రమానికి ఆలయ చైర్మన్ తాటాకం. నారాయణ శర్మ, ట్రస్ట్ బోర్డు సభ్యులు, కట్టా సుధాకర్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై నర్తకులను ఆశీర్వదించి, అభినందనలు తెలిపారు. "ఇలాంటి కార్యక్రమాలు యువతలో కళా అభిరుచిని పెంపొందించడమే కాక, భక్తి స్థలాలకు శాస్త్రీయ కళల వైభవాన్ని తీసుకువస్తాయి" అని వారు వ్యాఖ్యానించారు.

గురువు ప్రోత్సాహం %-% విద్యార్థుల ప్రతిభ

గురువు జి. రాణి ప్రియ మాట్లాడుతూ %-% "ఇది కేవలం నాట్యం కాదు, ఓ సాంస్కృతిక దృక్కోణం. అతి స్వల్ప వయసులోనే సిరి నిహిత సహా ప్రతి విద్యార్థి చూపించిన నిష్ఠ, శ్రమ, నాట్య నైపుణ్యం ప్రశంసనీయమైనవి. ఇలాంటి కార్యక్రమాలు కళాసేవకు బలమైన పునాది" అని పేర్కొన్నారు.

అనంతరం నృత్య కళాకారినిలకు ముఖ్య అతిధులు



ప్రశంసాపత్రాలు బహుకరించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆలయ కమిటీ, తల్లిదండ్రులు, వాలంటీర్లు, సంగీత బృందం సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



# దరఖాస్తుల పరిశీలనలో జాప్యం వద్దు : కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి స్పష్టం

## ప్రజావాణిలో 96 అర్జీలు స్వీకరణ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 14):ప్రజలు ఎంతో నమ్మకంతో అధికారులను ఆశ్రయిస్తారు కాబట్టి వారి సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, డి. విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 96 దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ం"ఎంతో వ్యయం, ప్రయాసలకోర్చుకొని తమ సమస్యల పరిష్కారానికి ప్రజలు మన వద్దకు వస్తున్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది," అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా సత్వర చర్యలు తీసుకోవాలని, తిరస్కరించే దరఖాస్తుల విషయమై తిరస్కరణకు గల కారణాలను అర్జీదారులకు తప్పనిసరిగా తెలియజేయాలని స్పష్టంచేశారు. అలాగే, స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో వెంట వెంటనే నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దిశ కమిటీ సభ్యుడిగా మిట్ట పరమేశ్వర్ రెడ్డి

పరిగి. మేజర్ న్యూస్ (జులై 14)

దిశ కమిటీ సభ్యుడిగా మిట్ట పరమేశ్వర్ రెడ్డి నియమితులయ్యారు. డా. కొప్పుల రాజశేఖర్ రెడ్డి స్థానంలో మిట్ట పరమేశ్వర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులును నియమించినట్లు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రకటించారు. తనపైన నమ్మకంతో దిషా కమిటీ సభ్యుడిగా నియమించిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి ఈ సందర్భంగా మిట్ట పరమేశ్వర్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.



# నేడు వికారాబాద్ జిల్లాకు మందకృష్ణ మాదిగ రాక

★ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు నాగని వెంకట్రాములు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 14)ःనేడు వికారాబాద్ జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ విచ్చేయనున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు నాగని వెంకట్రాములు పేర్కొన్నారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులకు 6 వేలు, వృద్ధులకు, వితంతువులకు చేయూత పింఛన్ వారికి 4000 రూపాయలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడానికి వస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత..



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 14)ःచౌడపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామ పంచాయతీలో పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణం కోసం ఉమ్మడి కుల్కచర్ల మండల మాజీ ఎంపిటిసి ఫోరం కన్వీనర్ గందె రాజప్ప తనవంతుగా 10వేల రూపాయలు, 3క్వింటళ్ళ బియ్యాన్ని నిర్వాహకులకు తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృప భక్తులందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇప్పాయిపల్లి గుండుమళ్ళ ఆనంద్, మొగులయ్య, వెంకటయ్య, ప్రసాద్, మహేష్, శ్రీనివాస్,భక్తులు పాల్గొన్నారు.

# నేడు వికారాబాద్‌కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక

★ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ వెల్లడి




వికారాబాద్,మేజర్‌న్యూస్(జూలై 14)ःకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులకు,వికలాంగులకు,వితంతువులకు పెన్షన్స్ పెంచుతామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ అన్నారు. మంగళవారం వికారాబాద్ కు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా సోమవారం వికారాబాద్ లోని అతిథి గృహంలో వికలాంగులు,వృద్ధులు, వితంతువులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగులకు,వితంతువులకు,వృద్ధులకు పెన్షన్స్ పెంచుతామని పెట్టారు కానీ నేటికీ పెంచకపోవడంతో వచ్చే నెల (ఆగస్టు) 13న హైదరాబాద్ లో మహాధర్నా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉంటుందని తెలిపారు. వృద్ధులకు,వితంతువులకు రూ. 4000, వికలాంగులకు రూ. 6000 పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారని గుర్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్ లేదని అంటున్న తరుణంలో ఎమ్మెల్యేల,ఎంపీలకు జీతాలు ఎందుకు ఆగడం లేదని ప్రశ్నించారు. కోట్లు ఖర్చు చేసి అందాల పోటీలకు ఖర్చు ఎలా పెట్టారని అన్నారు. వికలాంగుల,వృద్ధులు,వితంతువులకు పెన్షన్స్ పెంచాలని సన్నాహక సమావేశాన్ని నేడు వికారాబాద్‌లోని సత్యభారతి ఫంక్షన్ హాల్లో ఉంటుందని,ఆ సన్నాహక సమావేశానికి వృద్ధులు, వికలాంగులు,వితంతువులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీ ఎచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ళ జంగయ్య,జిల్లా అధ్యక్షుడు శ్యామ్,నాయకులు పుష్పరాని,పద్మమ్మ,సునీత,రాజు తదితరులు ఉన్నారు.

# ఎంపీ మల్లు రవికి బర్త్ డే విషెస్ తెలిపిన వినోద్ కుమార్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (జూలై, 14): నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి జన్మదినం సందర్భంగా సోమవారం ఘట్కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్ కుమార్ ఆయనను నగరంలోని నివాసంలో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# తీన్మార్ మల్లన్న పై దాడి చేయడం హీనమైన చర్య

**- బీసీల కోసం పోరాడుతున్న మల్లన్న పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి - చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య**



శంకరపల్లి మేజర్ న్యూస్ (జూలై 14) రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న పై దాడి చేయడం హీనమైన చర్య అని చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య అన్నారు. సోమవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలను ఏకతాటిపై తీసుకొచ్చి బీసీల కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న పై దాడి చేసిన వారిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. మల్లన్న పై దాడి చేసిన జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఏ రోజు బీసీల కోసం పోరాడింది అని ఎద్దేవా చేశారు. గత పది సంవత్సరాలలో ప్రభుత్వంలో ఉండి ఏ రోజు కూడా బీసీల కోసం ఆలోచించని వారు, ఈరోజు బీసీలపై కపట ప్రేమ చూపించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉండి గతంలో ఏ రోజు కూడా బీసీల కోసం ఆలోచించని వారు, ఇప్పుడు బీసీల కోసం పోరాడుతున్న మల్లన్న పై దాడి చేయడం సిగ్గుచేటు అని అన్నారు. గతంలో బీసీల కోసం పోరాడని నాయకులు, ఇప్పుడు బీసీలపై పోరాడమని అబద్ధాలు చెప్పడం సిగ్గుమాలిన చర్య అని తెలిపారు. బీసీల కోసం పోరాడుతున్న ఎవరి పైనా సరే దాడులు చేస్తే సహించేది లేదని, ప్రభుత్వం మల్లన్న పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే, బీసీల మందరం కలిసి ఉద్యమం చేస్తామని తెలిపారు. వెంటనే మల్లన్న పై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని, వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలలో బీసీలను పట్టించుకోని నాయకులు, మీడియా ముందుకు వచ్చి సంబరాలు చేసుకోవడం బీసీలను మోసం చేయడమే అని అన్నారు. బీసీల కోసం ఆలోచించే వారికే తమ మద్దతు ఉంటుందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై చట్టబద్ధత రావడం కోసం అన్ని పార్టీల నాయకులు మద్దతు ఇవ్వాలని తెలిపారు. బీసీలకు మద్దతు ఇవ్వని పార్టీలకు రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# కాంగ్రెస్‌తోనే బీసీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం

**▶▶ స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హర్షణీయం**

**▶▶ కొత్తూరు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్**

కొత్తూర్, మేజర్ న్యూస్ ( జూలై 14): కాంగ్రెస్ పార్టీ తోనే బీసీలకు అన్నిరంగాల్లో సముచిత స్థానం దక్కుతుందని కొత్తూరు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జండాగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. సోమవారం కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర మంత్రి మండలి తీర్మాణం చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కొత్తూరు మున్సిపల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీరమోని దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం బీసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తీర్మాణించడం అభినంధణీయమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర సర్వే వివరాలు బయట పెట్టకుండా, కేవలం గొర్రెలు, చేపలు పెంచుకోమని బీసిలను మభ్యపెట్టి చేతులు దులుపుకున్నదని విమర్శించారు. కాంగ్రెస్ బీసీలకు శాశ్వత రిజర్వేషన్ తెచ్చేందుకు కృషి చేస్తుంటే బి ఆర్ఎస్ నాయకులు అనాలోచితంగా మాట్లాడుతున్నారని వీర మోని దేవేందర్ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్, నాయకులు ఎమ్మె సత్తయ్య, చిల్కమర్రి నరసింహ, నవీన్ చారి, ఆంజనేయులు , భరత్, అంబటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలను అలవాటు చేసుకోవాలి : గౌతమ్ మోడల్ పాఠశాల యాజమాన్యం




గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 14)విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని హైదర్ షాకోట్ సన్ సిటీ గౌతమ్ మోడల్ పాఠశాల యాజమాన్యం విశ్వనాథ్ గాజ్రే , వినోద్ చౌగ్లే, అశోక్ గజ్రే, రామ్ సింగ్ లు అన్నారు. గౌతమ్ మోడల్ పాఠశాలలో నిర్వహించిన ఇన్వెస్టిట్యూర్ సెర్మని కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇలా చేయడం వలన భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగడంతోపాటు ఆత్మస్థైర్యం పెరుగుతుందని వెల్లడించారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో అంకితభావంతో విద్యను అభ్యసించి భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయకండి

**సాయి బాలాజీ నగర్ కాలనీ అధ్యక్షుడు స్వరూప్ రెడ్డి**



గండిపేట్. మేజర్ న్యూస్ (జులై 14)బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారాలను వేయకండి అని హెచ్చరిస్తున్న సాయి బాలాజీ నగర్ కాలనీ అధ్యక్షుడు స్వరూప్ రెడ్డి . ఆదివారం నాడు ఏ సి ఎఫ్ ఆధ్వర్యంలోక్లీన్ బండ్లగూడ – గ్రీన్ బండ్లగూడ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వరూప్ రెడ్డి పాల్గొని బహిరంగ ప్రదేశాలలో చెత్త చెదారాలను వేయవద్దని స్థానికులకు సూచించారు. అలా వేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. కొంతమంది తుమ నివాసాల్లోని వ్యర్థాలను చెత్తను సేకరించే ఆటోలో వేయకుండా. బహిరంగ ప్రదేశాల్లో తీసుకువచ్చి వేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఆరు బయట చెత్త వేయడం వల్ల కలిగే ఇబ్బందుల గురించి కాలనీలో ర్యాలీగా వెళ్లి అవగాహన కల్పించామని తెలిపారు. దీంతోపాటు బహిరంగ ప్రదేశాల్లో ఇచ్చుట చెత్తను వెయ్యవద్దు అని సూచిక బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ డి ఈ యాదయ్య ,లిబ్డం విల్లాస్ ప్రెసిడెంట్ మాధవ రెడ్డి , ఏ సి ఎఫ్ అధ్యక్షుడు వినయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు ,తిరుమల హిల్స్ కాలనీ అధ్యక్షుడు హరీష్ గౌడ్, కేకే ఫేస్ 1 అధ్యక్షుడు రాధాకృష్ణ , కిష్టారెడ్డి కాలనీ అధ్యక్షుడు విజయ్ చారి,యాదయ్య నగర్ అధ్యక్షుడు నరసింహ , ఇండస్ వ్యాలీమహేందర్ రెడ్డి , పరిసర కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ సమతుల్యతకు మొక్కలు ఎంతో దోహదపడతాయి : కొత్తకుర్మ సత్తయ్య





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 14 ) : ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు.సోమవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి సత్తయ్య ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి తో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతకు మొక్కలు ఎంతో దోహదపడుతాయని ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ కొత్త రాం రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ, అయ్యప్ప దేవస్థానం కమిటీ సభ్యులు నర్సింహ, అశోక్ గౌడ్,పల్స శ్రవణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 14): ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని బీసీ,ఎస్సీ,ఎస్టీ జాయింట్ ఆక్షన్ కమిటీ డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం తాహసీల్దార్ కె.గోపాల్ కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సీహెచ్ అంజనేయులు, డివిజన్ కమిటీ కన్వీనర్ గుండ్రాపల్లి అమరేందర్ పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రలో దాదాపు 26 వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 22 లక్షల మంది పైగా విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. వీరిలో 60 శాతం విద్యార్థులు తాము చదువుకుంటున్న పాఠశాలలకు దూరంగా నివాసం ఉంటున్నారు. పాఠశాలలకు వెళ్లి చదువుకుని రావాలంటే సరైనా బస్సులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఉండాలంటే ప్రభుత్వం ఉదయం, సాయంత్రం బస్సు సౌకర్యం కల్పించాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు గట్టగల్ల హోసన్, నాయిబ్రహ్మణ మండల అధ్యక్షుడు రమేష్, గూడూరు భాస్కర్, జి.కృష్ణ,టి.బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమం




మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 14):కల్వకుర్తి అసెంబ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, రాజస్వమండలాధికారి శ్రీనునాయక్ ఆధ్వర్యంలో సోమవారం మాడ్గుల మండలంలోని బూత్ స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మాడ్గుల నాయబ్ తహసీల్దార్ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని రైతువేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌ల బూత్‌స్థాయి అధికారులు పాల్గొన్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తనతో పాటు జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్, భార్గవ్, అన్ని బూత్‌ల సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నట్లు ఆయన వివరించారు.

# ఎరువుల సమస్య తీరేదెప్పుడో ?



- ఆర కోర ఎరువులతో ఇబ్బందులు పడుతున్న రైతన్నలు
- మార్కెట్లో అధిక ధరలకు విక్రయాలు
- ఏటా ఇబ్బందులు తప్పడం లేదంటున్న పలు గ్రామాల రైతులు
- ఎరువుల సమస్యలు తీర్చాలని ప్రభుత్వానికి రైతుల వినతి



పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 14)ః ఖరీఫ్ సీజన్ ప్రారంభంమై సుమారు నలుబై రోజులు దాటిన నేటికి పెద్దేముల్ మండలంలో ఎరువుల సమస్య తీరడం లేదు. ప్రభుత్వం ఆర కోర ఎరువులు అందచేయడంతో ఎటు సరిపోక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘంలో ఎరువులు రావడంతో రైతులు ఉదయం 8గంటల నుండి ఎరువుల కోసం బారులు తీరారు. బ్యాంకు సిబ్బంది పట్టా పాస్ బుక్‌కు రెండు నుండి మూడు బస్తాల యూరియ ఎరువులు అందచేయడంతో రైతులు ఏమి చేయాలంటు మండి పడుతున్నారు. నాలుగు గంటల పాటు ఎరువుల కోసం బారులు తీస్తే ఆర కోర ఎరువులు అందచేయడంతో ఎరువుల సమస్యలు ఎప్పుడు తీరుతాయంటు మండి పడుతున్నారు. మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వం చాలి చాలని ఎరువులు అందచేయడంతో సరైన సమయానికి పంటలకు ఎరువులు వేయక, దిగుబడి రాక , లాగోడికి పెట్టిన అప్పులు ముప్పవుతున్నాయని అంటున్నారు.ఓ పట్టా పాస్‌బుక్ పై మూడు బస్తాల ఎరువులు అందచేస్తే ఏ పంటలకు ఎంత వేయాలని రైతులు ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వం రైతుల గోసను పట్టించుకోక పోవడం సిగ్గు చేటని అంటున్నారు. అదే ఎరువులను మార్కెట్లో ఓ బస్తాకు రూ.40 నుండి రూ.50 వరకు అధిక ధరలకు విక్రయాలు చేసిన ఉన్నతాధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని పలు గ్రామాల రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించయిన ధరలకంటే ఒక్క రుపాయి కూడ అధిక ధరలకు విక్రయాలు చేస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారి లైసెన్స్‌లను రద్దు చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారులు చెప్పడం తప్ప ఇప్పటి వరకు ఎరువులు అధిక ధరలకు విక్రయాలు చేస్తే ఎవరిపై చర్యలు తీసుకున్నారని నాగులపల్లి, మారేపల్లి, బుద్దారం, గాజీపూర్, మంబాపూర్, కందనెల్లి, తింసాన్‌పల్లితో పాటు పలు గ్రామాల రైతులు వ్యవసాయ అధికారులకు ప్రశ్నిస్తున్నారు. కనీసం ఎరువుల దుకాణాల యజమానులు దుకాణాల్లోని స్టాక్ బోర్డులపై ధరల పట్టిక వేయకుండా ఇష్టం వచ్చిన ధరలకు విక్రయాలు చేస్తున్నారని అంటున్నారు.పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం, తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయాలు చేసిన అనుకున్నంత స్టాక్ లేక పోవడంతో రైతులు ఇబ్బందులు తప్పడం లేదని అంటున్నారు .కోన్ని సమయాలల్లో పంటలను అను కున్న సమయంలో ఎరువులు వేసిన ధిగుబడి సక్రమంగా రావడం లేదని, ఎరువులు ఇష్టం వచ్చిన సమయంలో పంటలకు వేస్తే ఏమి దిగుబడి వస్తుందని రైతన్నలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం కురుస్తన్న అడప దడప వర్షాలకు రైతులు చెరుకు, వరి, పత్తి, కంది పంటలకు ఎరువుల అందక తహ తహలాడుతున్నారు. కనీస ఎకరాకు సుమారు మూడు నుండి ఐదు నాలుగు బస్తాల వరకు ఎరువులు అవసరం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఎరువుల సమస్యను తీర్చాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం 45 కిలోల యూరియ బస్తాను రూ.270లకు విక్రయాలు చేయాలని అదేశాలున్న , మార్కెట్లో మాత్రం రూ.320 నుండి రూ.330లకు విక్రయాలు చేస్తున్నారని , ఈ విషయాన్ని సంబందిత అధికారులకు పిర్యాదులు చేసిన ఏమి లాభం లేదని పలు గ్రామాల రైతులు అంటున్నారు.ఇప్పటి కైన ఉన్నతాధికారులు స్పందించి ఎరువుల సమస్యలు తీర్చాలని రైతులు కోరుతున్నారు.

# మర్పల్లి కెజిబివి ఎస్ఓ మాకొద్దు...



- కెజిబివి గేటు ముందు విద్యార్థినిల ధర్నా
- కో ఆర్డీనేషన్ లేని స్టాఫ్
- టీచర్స్‌లో అంతర్గత విభేధాలు
- సముదాయించిన అధికారులు....ససేమిరా అన్న విద్యార్థులు



మర్పల్లి, మేజర్‌న్యూస్ (జులై14)ఃమర్పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ(కెజిబివి)పాఠశాలలో గత మూడు రోజుల క్రితం చెలరేగిన విద్యార్థీనుల ఆందోళన నేడు అధికారుల ముందు మరోసారి భగ్గుమంది.ఎంత మందీ అధికారులు నచ్చచెప్పిన విద్యార్థీనులు మరింత రెచ్చిపోయి ఎస్ఓ సునీత మేడం మాకొద్దు అంటూ వసతి గృహం ముందు సోమవారం ఆందోళనకు దిగారు.
శనివారం మద్యాహ్నం భోజనంలో పురుగులు వచ్చాయనీ మెనుప్రకారం భోజనం వండడం లేదనీ ఆందోళనకు దిగిన సంగతి విధితమే.దీంతో మర్పల్లి మండల స్థాయి అధికారులు స్పెషల్ ఆఫీసర్,కృష్ణమొహన్,తహసీల్దార్ పురుషోత్తం,ఎంపిడిఓ రాజమల్లయ్య,ఎంఈఓ అంజిలయ్యలు కలసి సోమవారం వసతిగృహాన్ని తనిఖి చేశారు.ఈసందర్భంగా వసతి గృహం విద్యార్థీనులు ఏకంగా అధికారుల ముందు ఈ ఎస్ఓ మాకొద్దు మెనుప్రకారం భోజనం పెట్టడం లేదు,పురుగుల అన్నం వడ్డిస్థుందనీ విద్యార్థీనులు ఆంధోళనకు దిగారు.అధికారులు స్పందించి ఓ నెల పాటు మేము పర్యవేక్షిస్తాము సక్రమంగా లేని పక్షంలో చర్యలు తీసుకుంటామనీ నచ్చ చెప్పారు.ఉపాధ్యాయుల మధ్య అంతర్గతంగా విభేదాలు ఉన్నట్లు కొన్ని ఆరోపనలు ఉన్నాయి.గతంలో అదేపాఠశాలలో అందరితో కలసిమెలసి పనిచేసిన సునిత అనే టీచర్ పదోన్నతిపై ఎస్ఓగా రావడంతో కొందరు ఉపాధ్యాయులు జీర్ణించుకోలేక ఆమేమీ గొప్ప అంటూ స్పెషల్ ఆఫీసర్(ఎస్ఓ) ఇచ్చే ఆదేశాలను ఖాతరు చెయ్యకపోవడం విద్యార్థులకు లేని పోనివి నేర్పించి గొడవలకు కారణం అవుతున్నారని ఆరోపణాలు ఉన్నాయి.ఒక్కరిద్దరూ ఉపాధ్యాయులకు ఇక్కడ నుంచి స్థానచలనం చేస్తే బాగుటుందని,వసతిగృహం బాగుపడుతుందని,280 మంది విధ్యార్థుల జీవితాలు బాగుపడాతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## డబిల్పూర్ గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ విరాళం

**మానవతా సేవల్లో ముందుండే మల్లారెడ్డి ట్రస్ట్**



మేడ్చల్,మేజర్ న్యూస్ (జూలై 14):మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆధ్వర్యంలో, మల్లారెడ్డి ట్రస్ట్ తరఫున డబిల్పూర్ గ్రామానికి సోమవారం ఫ్రీజర్ బాక్స్ (మృతదేహాన్ని డీకంపోజ్ కాకుండా ఉంచే శీతలీకరణ బాక్స్) విరాళంగా అందజేశారు.ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్పూర్ గ్రామంలో మృతదేహాన్ని తాత్కాలికంగా తగిన ఉష్ణోగ్రత వద్ద సురక్షితంగా ఉంచేందుకు ఈ ఫ్రీజర్ బాక్స్ గ్రామస్తులకు ఎంతో ఉపయోగపడనుంది. గ్రామ ప్రజల తరఫున ఎమ్మెల్యే మల్లారెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డబిల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాజమల్లరెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొని, మల్లారెడ్డి సేవా కార్యక్రమాలను అభినందించారు. గ్రామ అవసరాలను గుర్తించి, అవసరమైన మద్దతును అందించడంలో ఆయన చూపిస్తున్న నిబద్ధతను ప్రజలు ప్రశంసించారు.

## రాకొండ అనంతరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**దోమ కాంగ్రెస్ పార్టీ నాయకులు**



దోమ, మేజర్ న్యూస్ (జులై 14)ః దోమ మండల పరిధిలో ని బొంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రిటైర్డ్ ఎస్సై ,బొంపల్లిరాకొండ అనంతరెడ్డికి దోమ మండల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, సొసైటీ చైర్మన్, యాదవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్,పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్, శాంత్ కుమార్, బద్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల రాఘవేంద్ర రెడ్డి, కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

★ మంత్రి కి వినతి పత్రం అందజేసిన పూడూర్ మండలం కాంగ్రెస్ నాయకులు




పూడూర్ మేజర్ న్యూస్ (జూలై 14)ః దేవాలయాల అభివృద్ధికి సహకరించాలని యువజన కాంగ్రెస్ నాయకులు యాదగిరి గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా పర్యటనకు వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి కుండా సురేఖను కలిసి మండల పరిధిలోని చెన్గోముల్ గ్రామంలోని ఎస్సీ వాడలో వెలిసిన పోచమ్మ గుడి,బీసీ వాడలో ఉన్న ఎల్లమ్మ గుడి, బార్లపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఇందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్ పరిగి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ కుమార్ వెంకటయ్య నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## పచ్చని తెలంగాణ లక్ష్యంగా వనమహోత్సవం



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జులై 14)ః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రభుత్వ కళాశాలలో ఎంపీడీవో శ్రీనివాస్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి దగ్గర మొక్కలు నాటాలి అన్నారు.మొక్కల అధికంగా నాటడం వల్ల వర్షాలు అధిక మొత్తంలో కురుస్తాయి అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి, జంగం వీరన్న, మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప, హెచ్ఎమ్ శ్రీహరి రెడ్డి, మాజీ ఉప్ప సర్పంచ్ కుర్మనీ సరోజ కృష్ణ, ఉపాధ్యాయులు సాయిలు, కృష్ణ, పంచాయతీ సెక్రటరీ, ఉపాధ్యాయులు విద్యార్థులు మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా కృష్ణంరాజు



కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 14): పేద కుటుంబాలకు యూత్ కాంగ్రెస్ జాతీయ కో– ఆర్డినేటర్ కృష్ణంరాజు అండగా నిలు స్తున్నారు. కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్‌లో మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా నిలుస్తూ అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందిస్తున్నారు. కాలనీకి చెందిన జుంటుపల్లి బుగ్గప్ప కుమారుడు మోహన్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆయన సోమవారం అంత్యక్రియల నిమిత్తం బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. గత ఐదు సంవత్సరాలుగా కాలనీలో శుభ, అశుభ కార్యాక్రమాలకు తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు కృష్ణంరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# పచ్చని తెలంగాణే లక్ష్యంగా వన మహోత్సవం..

▶▶ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ▶▶ పాంబండ ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం

▶▶ రాష్ట్ర దేవాదాయ శాఖ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి










కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ మేజర్ న్యూస్ (జూలై 14):పచ్చని తెలంగాణే లక్ష్యంగా వన మహోత్సవం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని రాష్ట్ర దేవాదయ శాఖ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, డిసిసి అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని బండవెల్కిచర్ల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... పర్యావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆలయ ప్రాంగణం ఉండడం భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉందని అన్నారు. ఈ పురాతనమైన ఆలయ అభివృద్ధికి కచ్చితంగా నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇప్పటికే 1కోటి 20లక్షల రూపాయలు సిజిఎఫ్ కింద మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. దశలవారీగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్య నాయక్, డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా నాయకులు రవీందర్ నాయక్, కుమ్మరి స్వామి, శివరామ్ నాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, మాజీ ఎంపీపీ సత్య హరిచంద్ర, విఠల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు ఇవ్వాలంటే పార్లమెంట్‌లో ఆమోదించాలి

▶▶ చట్టబద్ధత అనంతరం స్థానికలు ఎన్నికలు నిర్వహించాలి ▶▶ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 14): రిజర్వేషన్లు ఇవ్వాలంటే పార్లమెంట్ బిల్లు ఆమోదించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మన్నే జయేందర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని ప్రకటించుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేస్తూ ఇచ్చిన జీవో ప్రకారం స్థానిక ఎన్నికలు నిర్వహించాలని జయేందర్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన బీసీల నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... సీఎం రేవంత్‌రెడ్డి మాటిమాటికి డిల్లీ వెళ్లి బీసీల కోసం ఒక్కసారైనా ప్రధానమంత్రి మోడితో చర్చించారా అని నిలదీశారు. ఏ చట్టం ప్రకారం రిజర్వేషన్లు ఇస్తున్నామని చెపుతున్నారో తెలపాలన్నారు.జీవోకు విరుద్ధంగా కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నుండి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని దానికి అనుగుణంగా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మభ్యపెట్టి మోసం చేసే పని చేస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు అమలు చెయ్యక పోతే జరగబోయే ఎన్నికల్లో బీసీలు అందరం ఐక్యంగా పోరాడి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థులు చిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు. బీసీలను తప్పుదోవ పట్టిస్తూ గారడి మాటలతో మోసం చేస్తున్న ప్రభుత్వాన్ని బీసీ మేదావులు, నాయకులు ప్రజలు ఐక్యంగా బలమేంటో చూపిస్తామన్నారు. ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేకనే రిజర్వేషన్లు ముందర వేసుకుని కాలం వెల్లదీస్తున్నారని విమర్శించారు.పీఏసీసీ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి,సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్‌లు దేరంగుల జంగయ్య, సదానంద్ గౌడ్, అశోక్ ముదిరాజ్, శ్రీహరి ముదిరాజ్, పర్వతాలు యాదవ్, యూత్ అధ్యక్షులు తాళ్ల కార్తిక్, నాయకులు శంకరి తిరుపతి,కాసోజు ప్రశాంత్ చారీ, మన్నే నరేందర్, శివలింగా చారీ, మెరుగు రాజు, కంద పెద్ద నర్సింహ, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏక్ పెడ్ మాకే నామ్ నినాదంతో విద్యార్థులతోటి మొక్కలు నాటే కార్యక్రమాని చేపట్టిన నారాయణ పాఠశాల

గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 14) ఏక్ పేడ్ మాకే నామ్ (అమ్మ పేరిట మొక్క) అనే నినాదంతో విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్పూర్ నారాయణ సి బి ఎస్ సి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు జి. సురేష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే విధంగా ప్రతిజ్ఞ చేయించమన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు పర్యావరణ పై అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. ముఖ్యంగా మొక్కలు నాటడం వలన సకాలంలో వర్షాలు పడడం తో పాటు పంటలు బాగా పండుతాయని కాలుష్య నిర్మూలన జరుగుతుందని విద్యార్థులకు వివరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ నగర్ ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి, కోఆర్డినేటర్ జ్యోతిరావు, అకాడమిక్ డీన్ తులసి, ఏవో మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

★అధికారులందరూ సమయపాలన పాటించాలి

★జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ★ప్రజావాణికి 126 ఫిర్యాదులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూలై 14)ః ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారి నుండి ప్రజావాణి లో 126 దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా అధికారులు అందరు సమయ పాలన పాటించాలని తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పూర్తి స్థాయి లో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ప్రజావాణిలో 126 దరఖాస్తులు రాగా అందులో కలెక్టరేట్ సెక్షన్లలకు , రెవిన్యూ , ఇతర శాఖలకు సంబంధించిన ప్రజా ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు.అర్జీదారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆయన ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్,ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి,వికారాబాద్ ఆర్ డి ఓ వాసుచంద్ర , వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతగా రానిస్తే ఎక్కడైనా విజయం సాధిస్తాం

### రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి







శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 14) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని మల్లిక కకన్వెన్షన్ లో త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో వివిధ రంగాలకు చెందిన దాదాపు 60 కంపెనీలు పాల్గొన్నారు. 4 వందల మంది యువతీయవకులు పాల్గొని తమకు నచ్చిన ఉద్యోగం కోసం ఎన్నికావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత ఇలాంటి అవకాశం సద్వినియోగం చేసుకోవాలి. ఎంపిక చేసిన కంపెనీ కోసం మొదట్లో ఎక్కువ జీవితం ఆశించకుండ కమీట్మెంట్తో పని చేసినప్పుడు ఉన్నత స్థాయికి ఎదుగుతామని ఈ సందర్భంగా ఆయన యువతనుద్దేశించి అన్నారు. అనంతరం వివిధ కంపెనీలకు ఎన్నికైన యువతకు కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ డీసీసీబీ డైరెక్టర్ బూర్కుంట సతీష్, బీఆర్ఎస్ నాయకులు కొనమొల్ల శ్రీనివాస్, చక్రధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ మండలంలో 584 ఇందిర మహిళ శక్తి గ్రుపులకు ...

- రూ.2.35 కోట్ల వడ్డీ లేని రుణాలు
- ఎస్ హెచ్ జీ గ్రూపులకు రూ.10 లక్షల వరకు ప్రమాద భీమా
- ఇన్‌చార్జీ ఎంపీడీఓ రతన్‌సింగ్








పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 14)ః పెద్దేముల్ మండలంలో 584 మహిళ శక్తి గ్రూపులకు రూ.2కోట్ల 35 లక్షల వడ్డీ లేని రుణాలు అందచేయడం జరుగుతుందని ఎంపీడీఓ రతన్‌సింగ్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల గోపాల్‌పూర్, మంబాపూర్, నాగులపల్లి, కందనెల్లి, తింసాన్‌పల్లితో పాటు పెద్దేముల్ మహిళ సమైఖ్య భవనంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎస్ఈఆర్‌పీ) ఇందిరా మహిళ శక్తి సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దేముల్ ఎంపీడీఓ రతన్‌సింగ్ ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రూ.10లక్షల వరకు ప్రమాద భీమా , రూ.2లక్షల వరకు సాధారణ భీమా అందచేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఓ డ్వాక్ర మహిళ సంఘంకు సుమారు రూ.20లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.మహిళా సంఘాలు జీవనోపాధి కోరకు చిన్న చిన్న వ్యాపారాలు శ్రీ నిధి, సీఐఎఫ్ రుణాలు,మహిళలకు స్కూల్ యూనిఫామ్ స్టీచ్చింగ్‌లు ఇచ్చి వాళ్ల ఆదాయ అభివృద్ధికి తోడ్పాటు, సోలార్ పంపు సెట్లు, పెట్రోల్ బంకుల నిర్వాహణ, గోదాంల నిర్వాహణ ,మహిళ శక్తి క్యాంటీన్‌లు, ఆర్‌టీసీ అద్దె బస్సులు, గెదేలు, మేకలు, కిరాణ దుకాణాల నిర్వాహనకు పెద్ద ఎత్తున రుణాలు మహిళ శక్తిలో భాగంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. పెద్దేముల్ మండల ఏపీఓ బాలయ్య మాట్లాడుతూ పెద్దేముల్ మండలంలో 965 డ్వాక్ర సంఘాలున్నాయని , అందుల్లో 2025-2026 సంవత్సరంలో రూ.7 కోట్ల 50 లక్షల రుణాలు ప్రభుత్వం ఇప్పటి వరకు ఇవ్వడం జరిగిందన్నారు.అంతేగాకుండా తట్టెపల్లి గ్రామ సంఘంకు రూ.12 లక్షల నిధులతో ట్రాక్టర్ అందచేయడం జరిగిందని ఏపీఓ తెలియచేశారు. అంతేగాకుండా 584 డ్వాక్ర గ్రుపులకు వడ్డీలేని రుణాలు రూ.2కోట్ల 35లక్షల నిధులు వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందని తెలియచేశారు. ప్రభుత్వం నుండి రుణాలు తీసుకున్న సంఘాలు సక్రమంగా రుణాలు చెల్లిస్తే ప్రభుత్వం ఎన్ని రుణాలైన ఇవ్వడానికి సిద్దంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు రుణాలు తీసుకోని అభివృద్ధి చెందాలని తెలియచేశారు. ఈ నెల 10 నుండి 18వ తేది వరకు అన్ని గ్రామాలల్లో ఇందిర మహిళ శక్తి సంబరాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మండల గ్రామ సంఘం అధ్యక్షురాలు పావని, కార్యదర్శి మంజుల , సీసీలు సత్యనారాయణ, సయ్యద్, లక్ష్మయ్య, వీరప్ప, వెంకటేష్, బాల్‌రాజ్, నర్సమ్మ, మంజుల, స్వప్న, ఆనంతయ్యతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# నీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు : కమిషనర్ వెంకట్ రెడ్డి హామీ

## దమ్మాయి గూడ మున్సిపాలిటీలో ఆరోగ్య, శుభ్రతపై ప్రత్యేక కార్యాచరణ







కీసర,మేజర్ న్యూస్ (జూలై 14):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా దమ్మాయి గూడ మున్సిపాలిటీ సోమవారం నాడు ఆరోగ్య, పారిశుద్ధ్యం, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది. ముఖ్యంగా మున్సిపల్ లోని కీసర వార్డ్ అంబేద్కర్ నగర్ కాలనీలో ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాల మెరుగుదల దృష్ట్యా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజల సమస్యలపై స్పందించిన కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి వేగంగా చర్యలు చేపట్టి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

నీటి సమస్యలపై కమిషనర్ హామీ:

శివాజీ నగర్, ఇందిరమ్మ నగర్ కాలనీల్లో త్రాగునీటి సమస్యలు తీవ్రమై ఉన్నట్లు స్థానికులు వివరించగా, కమిషనర్ వెంకట్ రెడ్డి మూడు రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తామంటూ హామీ ఇచ్చారు. సంబంధిత శాఖలను సమన్వయం చేసేందుకు ఆయన తక్షణ చర్యలు చేపట్టారు.

సీజనల్ వ్యాధుల నివారణ %-% ఇంటింటికీ అవగాహన:

అంబేద్కర్ నగర్ కాలనీలో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులపై ఇంటింటికీ అవగాహన కల్పించారు. తడి, పొడి వ్యర్థాల వేరు చేయడంపై ప్రజలకు సూచనలు అందించారు. గృహ స్థాయిలో సేంద్రీయ వ్యర్థాలను కంపోస్టింగ్ చేయడం పై ప్రోత్సాహం కల్పించారు.

సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వ్యతిరేక ప్రచారం:

సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌ల వినియోగం మానేందుకు మైక్ ద్వారా ర్యాలీ ప్రచారం నిర్వహించారు. కీసర చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. రోడ్డు పక్కల చెత్తను, పొదలను తొలగించారు.

ఇతర ముఖ్య కార్యక్రమాలు:

జంతు జనన నియంత్రణ: వీధి కుక్కలు,ఇంటి కుక్కలకు స్టెరిలైజేషన్, టీకా కార్యక్రమాలు చేపట్టారు.వాణిజ్య లైసెన్స్ పరిశీలన: అనధికార వ్యాపారాలపై పరిశీలన జరిగింది.భువన్ సర్వే: ఆస్తుల నమోదు, భువన్ యాప్ ద్వారా డిజిటలైజేషన్ తనిఖీ మున్సిపల్ మేనేజర్ ఎ. వెంకటేషం ఆధ్వర్యంలో జరిగింది.శుభ్రతా చర్యలు: కాలనీల్లో శుభ్రత పనులు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో కీసర మండల పిఏసీఎస్ వైస్ చైర్మన్ పన్నాల బుచ్చిరెడ్డి,కీసర గుట్ట ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఎన్. మధు సూధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్ గుప్తా,రామిడి విజయ్ రెడ్డి,ముద్దం వెంకటేష్ యాదవ్, జూపల్లి రవి,సిహెచ్.కృష్ణారెడ్డి, వివిధ పార్టీల సీనియర్ నాయకులు, మున్సిపల్ మేనేజర్ ఎ.వెంకటేషం, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, కార్యాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, కాలనీ మహిళలు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.




## సిరిపురం ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన మండల అధికారులు





మర్పల్లి, మేజర్‌న్యూస్ (జులై14)ఃమండలంలోని సిరిపురం యస్సీ బాలుర వసతి గృహంలో ఆదివారం పురుగుల అన్నం వడ్డించారని విద్యార్థులు ఆందోళనకు దిగడంతో సోమవారం అధికారులు ఎస్సీ హస్టల్‌ను తనిఖీ చేశారు.మండల స్థాయి అధికారులు ఎంపిడిఓ రాజమల్లయ్య,స్పెషల్ ఆఫీసర్ తహాశిల్దార్ పురుషోత్తంలు వసతి గృహాన్ని పరిశీలించి బియ్యంను,హస్టల్ పరిసరాలను పరిశీలించారు.

బియ్యంలో ఏలాంటి పురుగులు లేకపోవడంతో తిను బండారాలతో పాటు పరిసరాలను పరిశుభ్ర ంగా ఉంచాలనీ మరోసారి ఈలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా జాగ్రతలు తీసుకొవాలనీ వార్డెన్ తుల్జారాం ను అధికారులు ఆదేశించారు.బియ్యంలో ఏలాంటి పురుగులు లేవనీ బయటినుండి వచ్చి పడి ఉండవచ్చుననీ వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.వార్డెన్ ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలనీ మంచినీరు ఆహారం విద్యార్థులకు వేడి వేడిగా ఫ్రేష్‌గా అందివ్వాలనీ వర్కర్లను వారు ఆదేశించారు.అనంతరం విద్యార్తులకు తగు జాగ్రతల పై అధికారులు సూచనలు చేశారు.

# పంచాయతీ స్థలాల ప్రైవేటు పరం వద్దు

### మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జులై 14)ః హరిత సౌభాగ్యం పేరిట గ్రామపంచాయతీ స్థలాలను ప్రైవేటు సంస్థకు అప్పగించే నిర్ణయాలను మానుకోవాలని వికారాబాద్ జిల్లా సర్పంచుల సంగం నాయకులు దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.( ఐఓఆర్‌ఏ )ఎకో లాజికల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు ముప్పై ఏళ్ళ పాటు పంచాయతీ ఖాళీ స్థలాలను హరిత సౌభాగ్యం ప్రాజెక్టుల పేరిట అప్పగించేందుకు ఆ సంస్థ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చు కుంటుందని అందుకు పంచాయతీ పాలక వర్గాలు ఏర్పడక ముందే ప్రత్యేక అధికారులతో గ్రామ సభలు నిర్వహించి తీర్మాణాలు చేసుకోవాలని పంచాయతీరాజ్ రాష్ట్ర శాఖ ద్వారా ఆదేశాలు జారీ అవుతున్నట్లు సమాచారం ఉన్నందున ఈ నిర్ణయం గ్రామిణ ప్రాంత పంచాయతీ ల హక్కులను కాలరాయడమే నని రాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు . పంచాయతీలకు ఉన్న గ్రామకంటాలు ఇతర ఇతర కాళి స్థలలాను గుర్తించి ప్రైవేట్ సంస్థకు అప్పగిస్తే భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి కీ ఏదైనా స్థలం సేకరించాలి అంటే మళ్ళీ ఆ సంస్థ క్లియరెన్స్ తీసుకోవాలి అందుకు ఎన్నో ఇబ్బందులు అవుతాయి హరిత సౌభాగ్యం అంటే చెట్లు పెంపకంలో భాగంగా లాభదాయకం అయినా చెట్లు పెంచి పంచాయతీలకు కార్బన్ క్రెడిట్స్ ద్వారా వచ్చే ఆదాయంలో ఎంత వాటా ఇవ్వాలన్న నిర్ణయం కూడా జరుపకుండా ఏకంగా పంచాయతీ స్థలాలను అప్పగించడంలో పునరాలోచించాలి రాష్ట్రా సర్పంచ్ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నిర్ణయాన్ని వ్యతిరేకస్తున్నట్లు రాజిరెడ్డి తెలిపారు.

# అక్రమ తవ్వకాలను ఆపాలి : మహమ్మద్ ఖలీల్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 14)ః తమ భూమిని కాపాడాలని మహమ్మద్ ఖలీల్ పేర్కొన్నారు. ఆదివారం వికారా బాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ధారూర్ మండలం అంతారం గ్రామంలోని సర్వే నెంబర్ 30 , 33 పట్టా భూమిలో అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. అంతారం గ్రామ మాజీ సర్పంచ్, తన కుమారుడు ఇద్దరు తమకు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. పట్టా భూమిలో మైనింగ్ చేసిన కూడా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. అదేవిధంగా తమ భూమిని అక్రమంగా కబ్జా చేసి మైనింగ్ చేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ భూమికి రక్షన కల్పించాలన్నారు.

# ఫీజురియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి :ఎస్ఎఫ్ఐ డిమాండ్



చేవెళ్ల, మేజర్‌నూ ్యస్ (జూలై 14) ః కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతుందని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, బ్యాగరి అరుణ్‌కుమార్ అన్నారు. ఫీజురియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలంటూ సోమవారం హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిపై విద్యార్థులతో కలిసి రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ.... రాష్ట్రంలో 6ఏళ్లు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురియింబర్స్‌మెంట్‌లను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చలగాటం ఆడుతుందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి 18నెలలు గడిచిన విద్యార్థులకు ఇవ్వాల్సిన నిధులపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం సిగ్గుచేటాన్నారు. విద్యవ్యవస్థపై రేవంత్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షులు ఎండీ.సమీర్, యశ్వంత్, డివిజన్ కార్యదర్శి చరణ్‌గౌడ్, చందు, తేజ, చిరంజీవి, ప్రశాంత్, మోసిన్, హజర్, వంశీ, సాయి తదితరులు ఉన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్‌లో ఒక మైనర్ బాలుడికి విముక్తి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 14): ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా మాడ్గుల మండలం అన్నెబోయిన్‌పల్లి శివారులోని వెంకటేశ్వర పౌల్ట్రీఫారంలో సోమవారం మాడ్గుల సి.ఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బాలకార్మికుడితో పనులు చేయిస్తున్నట్లు గుర్తించి సదరు బాలకార్మికుడికి విముక్తి కల్పించి విచారణ చేపట్టినట్లు సి.ఐ వేణుగోపాల్ తెలిపారు.

## రసాయన శాస్త్రంలో తుమ్మూరి సుధీర్ రెడ్డికి పీహెచ్డీ



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి తుమ్మూరి సుధీర్ రెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. హెటెరోసైక్లిక్, సుగంధ సమ్మేళనాల యొక్క సమర్థవంతమైన సంశ్లేషణ, స్పెక్ట్రల్, గణన, జీవ అధ్యయనాలు చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఎగోనాల్, హెూమియోగోనాల్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాల కోసం డాక్టర్ రెడ్డి నూతన, ఖర్చుతో కూడుకున్న సింథటిక్ పద్ధతులను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఇవి కోవిడ్–19 ప్రధాన ప్రోటీజ్, రొమ్ము క్యాన్సర్ ప్రోటీన్లు బిఆర్సిఎ 1,2 లతో బలమైన అనుబంధాలను చూపించాయ న్నారు. ఆయన సమగ్ర అధ్యయనంలో గణన విశ్లేషణలు అంచనాలు, ఫార్మకోకైనెటిక్ ప్రొఫైలింగ్ ఉన్నట్టు తెలిపారు. ఇవి అధిక ఔషధ సారూప్యత, జీవ సామర్థ్యాన్ని వెల్లడిస్తాయన్నారు. 2,3–డైహైడ్రోబెంజోఫ్యూరాన్–5–కార్బాక్సమైడ్ స్కాఫోల్డ్ ను కలిగి ఉన్న సల్ఫోనిల్ పైపెరిడిన్ అనలాగ్ల సంశ్లేషణ ఉన్నాయని, ఇది ఎమ్సిఎఫ్ –7 రొమ్ము క్యాన్సర్ కణాలను నిరోధించడం ద్వారా గణనీయమైన క్యాన్సర్ వ్యతిరేక చర్యను ప్రదర్శించిందని తెలిపారు. మిమోసిఫోలియోల్ ఉత్పన్నాలు, కీటోప్రోఫెన్ వంటి అదనపు సమ్మేళనాలను కూడా సంశ్లేషణ చేసి చికిత్సా సామర్థ్యం కోసం మూల్యాంకనం చేశారన్నారు. డాక్టర్ రెడ్డి అధ్యయనం భవిష్యత్తులో ఔషధ అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుందని, ఎగోనాల్, డైహైడ్రోబెంజోఫ్యూరాన్ స్కాఫోల్డ్ కోవిడ్–19, రొమ్ము క్యాన్సర్ రెండింటినీ లక్ష్యంగా చేసుకుని ద్వంద్వ చర్య చికిత్సలకు ఆశాజనక మార్గాలుగా ఉద్భవించాయని పేర్కొన్నారు. డాక్టర్ సుధీర్ రెడ్డి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆరోగ్యంపై దృష్టి సారించిన క్రాంప్టన్ కొత్త ఆవిష్కరణ




మాదాపూర్ మేజర్ న్యూస్ : 'హెల్తీ ఛాయిసెస్ మేడ్ ఈజీ' అనే నినాదానికి అనుగుణంగా, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ తాజాగా 'అమియో ఫ్రెష్ న్యూట్రి బ్లెండర్'ను మార్కెట్లోకి విడుదల చేసింది. ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించాలనుకునే వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ నూతన బ్లెండర్ కొత్త తరం స్మార్ట్ కిచెన్ ఉత్పత్తిగా నిలుస్తోంది. ప్రస్తుతం జీవన శైలి వేగంగా మారుతున్న తరుణంలో, సమయాన్ని ఆదా చేస్తూ, పోషకాహారాన్ని అందించే పరిష్కారాలపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో రూపొందించిన అమియో బ్లెండర్, శక్తివంతమైన 400 వాట్ల మోటార్‌తో వేగంగా మరియు సమర్థవంతంగా పని చేస్తుంది. మాక్సి బ్లెండ్ టెక్నాలజీతో క్రీమీ స్మూతీలు, షేక్స్, డిప్స్ వంటి పదార్థాలను కొద్దిక్షణాల్లో సిద్ధం చేయగలదు. ఈ బ్లెండర్ సురక్షిత వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని పవర్ బటన్, ఇంటెలిజెంట్ లాకింగ్ మెకానిజంతో రూపొందించబడింది. బీపిఎ –రహిత జార్లతో, ఎస్ ఎస్ 304 స్టెయిన్లెస్ బ్లేడ్లతో తయారు చేయబడిన ఈ ఉపకరణం ఆరోగ్యకరమైన ఆహార తయారీలో మానదండిగా నిలుస్తోంది. అలాగే లీకేజీ లేని డిజైన్, యాడ్–ఆన్ సిప్పర్ క్యాప్, స్టోరేజీ లిడ్స్ వంటివి దీన్ని మరింత వినియోగదారులకు అనుకూలంగా మారుస్తున్నాయి. ఈ సందర్భంగా కంపెనీ పిఎల్ హెడ్ కేతన్ చౌదరి మాట్లాడుతూ, "నేటి వినియోగదారులకు ఆరోగ్యంతో పాటు సౌలభ్యం కూడా ముఖ్యం. అమియో న్యూట్రి బ్లెండర్ అలాంటి అవసరాల నిమిత్తం రూపొందించాం. ఇది డిజైన్, పనితీరు, వినియోగదారుల అనుభవాన్ని సమన్వయపరిచిన పరిష్కారం" అని తెలిపారు. ఈ బ్లెండర్ ప్రస్తుతం 5,299/– ధరకు భారతదేశంలోని ప్రముఖ ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంది. సమతుల్య జీవనశైలికి దోహదపడేలా క్రాంప్టన్ తీసుకొచ్చిన ఈ నూతన ఆవిష్కరణ ఆరోగ్యమే లక్ష్యంగా తీసుకునే వినియోగదారులకు సమర్థవంతమైన పరిష్కారంగా నిలవనుంది.

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఖైరతాబాద్ నియోజకవర్గం బంజారాహిల్స్ ఎం.బి.టి నగర్‌లో ఎం.అర్.పి.ఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జెండా దిమ్మెను, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి కుల అహంకారంతో తొలగిం చారని ఆరోపిస్తూ ఏం.అర్.పి.ఎస్, ఎం.ఎస్.పి నేతలు బషీర్బాగ్‌లోని ఎస్.సి, ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను సోమవారం రోజు కలిశారు. ఈ ఘటనపై తక్షణమే ఎస్.సి., ఎస్.టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సంఘ టనపై స్పందించిన కమిషన్ చైర్మన్, బంజారాహిల్స్ ఏ .సి.పి కి ఫోన్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏం.ఎస్.పి. తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజి. వెంకట్ స్వామి మాదిగ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టీ.వి నం˘సింహారావు మాదిగ, జిల్లా ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.



## తుమ్మలపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు ఎలా జరుగుతున్నాయో ఎం పి డి ఓ, తహాశీల్దార్‌లు తనకి





జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:14): మండల పరిధిలోని తుమ్మల పల్లి లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లు ఎలా జరుగుతున్నాయో సోమవారం నాడు ఎం పి డి ఓ, తహాశీల్దార్ లు తనకి చేశారు. ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ లబ్ధిదారుల తో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకు న్నారని ఆయన తెలిపారు. ప్రతి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ నానికి సరిపోను ఇసుక ను ప్రతి ఇంటికి 8. ట్రాక్టర్ల చొప్పున కుపన్లను ఇస్తున్నామని ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మీరూ తొందరగా ఇళ్ల నిర్మాణ లు అయిపోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ ఏ. ఈ. అన్వేష్, తహాశీల్దార్ జగదీశ్వర్, ఆ గ్రామ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాష ను పరామర్శించిన నాయకులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై 14) : లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాష భార్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, మాజి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్ అలీ, మూడ అశోక్ లు సోమవారం పట్టణంలోని పాషా నివాసానికి చేరుకొని ఆయనను పరామర్శించి ఓదార్చారు.

## బూత్ స్థాయి అధికారులకు శిక్షణ




కడ్తాల్, మేజర్ న్యూస్ ( జూలై 14): కడ్తాల్ మండల రైతు వేదికలో సోమవారం తహసీల్దార్ ముంతాజ్ బేగమ్ ఆధ్వర్యంలో బిఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ శ్రీనునాయక్ , మాస్టర్ ట్రైనర్లు హాజరై బూత్ స్థాయి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ తహసీల్దార్ ముంతాజ్ బేగం, రెవిన్యూ సిబ్బందితో పాటు మండలంలో వివిధ పోలింగ్ బూత్ ల బిఎల్ ఓ లు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నపై దాడి చేస్తే సహించేది లేదు

### జిల్లా తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు ఘనపురం శ్రీనివాస్



వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 14)ః తెలంగాణలోని సబండ బీసీ వర్గాల కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న పై, తీన్మార్ మల్లన్న కార్యాలయం పై ఆదివారం ఉదయం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో వారి అనుచరులతో తీన్మార్ మల్లన్న పై దాడి చేయడంజరిగిందని ఈ విషయంపై వికారాబాద్ జిల్లా తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు ఘనపురం శ్రీనివాస్, ఆధ్వర్యంలో జిల్లాలోని ఎన్టీఆర్ చౌరస్తాలో కల్వకుంట్ల కవిత దిష్టిబొమ్మను దగ్ధం చేసి కల్వకుంట్ల కవితకు వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది అనంతరం తీన్మార్ మల్లన్న టీం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఘనపురం శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సబ్బండ వర్గాల కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న పై, మల్లన్న కార్యాలయం క్యూ న్యూస్ ఆఫీస్ పై కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి అనుచరులతో , గతంలో నయీం ముఠాలో పనిచేసినటువంటి కొందరు వ్యక్తులచే మల్లన్నను హతమార్చేందుకు ప్రయత్నం చేసిన సందర్భంలో, చాకచక్యంగా మల్లన్నకు ప్రాణాపాయం నుండి రక్షించేందుకు మల్లన్న గన్మెన్లు వ్యవహరించిన తీరుని, ప్రశంసించారు, తీన్మార్ మల్లన్న మాట్లాడిన మాటలలో తప్పేమి లేదని కంచం పొత్తు,మంచం పొత్తు, అనే పదాలకు, మీ నాన్నను అడిగి అర్థాలు తెలుసుకో , తెలంగాణ ఇతిహాసం తేలుకోవాలని ,కనీస అవగాహన లేక అవగాహన రాహిత్యంతో దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదని,మీ పార్టీలో నీకు మనుగడ లేక, నిన్ను ఎవరు పట్టించుకోవడంలేదని నీ మనుగడ కోసం ఇలాంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే, ఊరుకునేది లేదని, తీన్మార్ మల్లన్న అంటే ఏమిటో మీ నాన్నని అడిగి తెలుసుకో ఇంకొకసారి ఇలాంటి దాడులకు పాల్పడితే నీ అంతు చూస్తామని , రాష్ట్రంలో ఎక్కడ తిరిగిన అడ్డుకొని తీరుతామని ఖబర్దార్ కవిత అని హెచ్చరించారు. ఏదేమైనా మరో మారు తీన్మార్ మల్లన్న పై అవాకులు చవాకులు మాట్లాడితే దాడి చేయించాలని ప్రయత్నం చేస్తే ఖబర్దార్ అని వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఘనపురం శ్రీనివాస్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గం ఇంచార్జ్ వేమన్న , వికారాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ జగదీష్ చారి , వికారాబాద్ మండల అధ్యక్షులు ఏం సంతోష్ , నవబు పెట్ అధ్యక్షులు కె.హరీష్ , మరియు ఫయాజ్ , కార్తీక్ , మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల రుణాలకోసం దరఖాస్తుల ఆహ్వానం : జిల్లా సంక్షేమాధికారిణి కృష్ణవేణి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (జులై 14)ః దివ్యాంగులు ఆర్థిక స్వాలంబన ద్వారా సాధారణ జీవనం సాగించేందుకు వ్యవసాయ అనుబంధ పరిశ్రమ, సేవ, వ్యాపారం స్థాపించుకుని జీవనోపాది పొందాలనే లక్ష్యంతో దివ్యాంగులకు ప్రభుత్వం ఉపాది, పునరావాస పదకం అమలు చేస్తుందని జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి తెలిపారు. ఈ పథకం కింద బ్యాంకు లింకేజీ లేకుండా నేరుగా రూ.50 వేలతో 22 యూనిట్లు, బ్యాంకు లింకేజీతో రూ.లక్ష (1), రూ.2 లక్ష లు (1), రూ.3 లక్షలతో (1) యూనిట్లు మంజూరు చేయడం జరిగుతుందని పేర్కొన్నారు. 2025-25. ఆర్థిక సంవత్సరంలో లబ్దిదారుల ఎంపిక ఆన్లైన్లో జరుగుతుందని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్నవారు రీరీర్జ్.జౌఛఝఝ ట.ఛిజజ.జౌ౦.జీ వెబ్సైట్లో ఈనెల 14 నుంచి 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులకు వైకల్యం కనీసం 40 శాతం పైబడి ఉండాలి. 21 నుంచి 55 ఏళ్ల లోపువారు అర్హులు, అభ్యర్థుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు ఉండాలని తెలిపారు.5 ఏళ్లలలో ఈ పథకం కింద లబ్ది పొందకుండా ఉండాలని పేర్కొన్నారు. దరఖాస్తు సమయంలో సదరం ధ్రువీకరణ పత్రం, ఆధార్వార్డు ఇటీవల తీసుకున్న ఆదాయ ధ్రువీకరణ పత్రం, కులం, నివాస ధ్రువీకరణ, వయస్సు నిర్ధారణ పత్రాలు, విద్యార్హత సర్టిఫికెట్లు పాస్ ఫొటో జత చేయాలని తెలిపారు.

# ప్లాస్టిక్ మల్చింగ్ షీట్తో ఎన్నో ప్రయోజనాలు



వికారాబాద్, మేజర్న్యూస్ (జులై 14)ః మొక్కల చుట్టూ ఉండే నేల భాగాన్ని కవర్ కప్పి ఉంచడాన్ని మాల్చింగ్ అంటారు. ప్లాస్టిక్ షీటుతో మల్చింగ్ వేయడం ప్రస్తుతం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. వాటితో రైతులకు చాలా ప్రయోజనాలు ఉంటాయని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి సత్తార్ తెలిపారు. లాభాలు..?సమగ్ర కలుపు నివారణ: సూర్యరశ్మిని నేరుగా కలుపు మొక్కలకు సోకకుండా చేయడంతో కిరణజన్య సంయోగ క్రియ జరగిక సుమారు 85 శాతం వరకు కలుపు నివారణ అవుతుంది. తద్వారా పర్యావరణ సంరక్షణ జరుగుతుంది. సమర్థవంతమైన నీటి యాజమాన్యం.?మొక్క చుట్టూ భూమిలో ఉండే తేమను ఆవిరి కాకుండా నివారించడంతో వివిధ కాల పరిమితులు గల పంటలకు 30-40 శాతం వరకు నీటి ఆదా అవుతుంది. ఇంకా దీనిని బిందు సేద్య పద్ధతిలో కలిపి వాడితే అదనంగా 20 శాతం నీరు ఆదా అవుతుంది. తద్వారా పంటలకు 2-3 నీటి తడులు ఆదా అవుతాయి.?నీరు పారించడం లేదా వర్షపు నీరు నేరుగా భూమిపైన పడకుండా నివారించడంతో నేల కోతను నివారించి పైపొరల్లో భూసారాన్ని కాపాడవచ్చు.?మల్చింగ్ షీటు వేసిన తర్వాత భూమి పైపొరల్లో నేల గుల్లబారి వేరు వ్యవస్థ బాగా వృద్ధి చెందుతుంది. దీంతో నీరు, ఎరువులు, భూమి లోపలి పొరల్లో నుంచి కూడా మొక్కలకు అధికంగా లభ్యమవుతాయి. దీంతో వంట కాలం తర్వాత నేల తయారీకి అయ్యే ఖర్చు ఆదా అవుతుంది.నేల ఉష్ణోగ్రత నియంత్రణ మొక్క చుట్టూ సూక్ష్మ వాతావరణ పరిస్థితులను కలుగజేస్తూ నేల ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది. తద్వార నేల లో ఉండే సూక్ష్మజీవుల చర్య అధికమై నేల స్వభావాన్ని మెరుగు పరుస్తూ పోషక పదార్థా లు అందేలా చేస్తుంది. దీని ద్వారా భూమిలోని క్రిములు, తెగుళ్లు కలుగ జేయు శిలీంధ్రాలు నివారించబడతాయి. నాణ్యమైన అధిక దిగుబడులు పంట కాలం అనుకూల సూక్ష్మ వాటీతావరణ పరిస్థితులు కలగడంతో పంట ఏపుగా పెరిగి మంచి నాణ్య తతో కూడిన అధిక దిగుబడులు (20-50 శాతం) పొందవచ్చు.ఈ సంవత్సరం 1300 ఎకరాల వరకు మల్చింగ్ వేసిన రైతులకు రాయితీ అందించవచ్చని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి సత్తార్ తెలిపారు. అర్హులైన రైతులు తమ భూమి పాస్ బుక్, ఆధార్ మరియు బ్యాంక్ ఖాతా తో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# అందరికీ చదువు - మనందరి బాధ్యత

### ఉల్లాస్ సాక్షరత కార్యక్రమంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 14):కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న నవ భారత సాక్షరత కార్యక్రమం %-% ఉల్లాస్ మేడ్చల్ జిల్లాలో ప్రారంభమైంది. పదిహేను సంవత్సరాల పైబడిన నిరక్షరాస్యులకు చదువు నేర్పే ఉద్దేశంతో ఈ కార్యక్రమం సాగుతుంది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ. విజయ కుమారి, జిల్లా వయోజన విద్యాశాఖ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారిణి అనిత పాల్గొన్నారు.వయోజన విద్యా విభాగం ప్రతినిధులు మాట్లాడుతూ %-% చదువు చెప్పడానికి వయస్సు అడ్డంకి కాకూడదని, చదువు తెలిసిన ప్రతి ఒక్కరూ కనీసం ఇద్దరికి చదువు చెప్పి అక్షరాస్యులుగా చేయాలని కోరారు.ఒక్కో వాలంటీర్ ఉపాధ్యాయునికి పదిమంది నిరక్షరాస్యులను జతచేసే విధంగా మాచింగ్ బ్యాచింగ్ విధానం చేపడతారు. వారి వివరాలను సేకరించి ఉల్లాస్ విద్యా యాప్లో నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం మేడ్చల్ జిల్లాలో అక్షరాస్యత 82.49 శాతం ఉంది. ఉల్లాస్ ద్వారా ఇది 100 శాతానికి చేరాలన్నదే అధికారుల లక్ష్యం. “ఈ అక్షర యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి” అని కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పిలుపునిచ్చారు.

# పేదలకు చేయూతగా సీఎం రిలీఫ్ ఫండ్

### రామారం గోపాల్ రెడ్డికి రూ.32,500 చెక్ - వజ్రష్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ



కీసర,మేజర్ న్యూస్ (జూలై 14 ):పేద ప్రజలకు ఆర్థికంగా అండగా నిలవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుందని మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ప్రతి కుటుంబానికి ఆపద సమయంలో ప్రభుత్వం భరోసాగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందించేందుకు మేము నిరంతరం కృషి చేస్తున్నాం. అర్హులైన ప్రతీ ఒక్కరికీ మద్దతుగా ప్రభుత్వం ఉండబోతుంది,” అని తెలిపారు.సోమవారం రోజు ఆయన చేతుల మీదుగా రామారం గోపాల్ రెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.32,500 చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోల కృష్ణ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి పాల్గొన్నారు.

# పట్టుబడ్డ అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లు

దోమ, మేజర్న్యూస్ (జులై 14)ః అక్రమంగా మట్టిని తరలిస్తే చర్యలు తప్పవుఅక్రమంగా మట్టిని తరలిస్తున్న టిపర్లను పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన దోమ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దోమ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దోమ మండల పరిధిలోని ఊటు పల్లి గ్రామ సమీపంలోని సర్వే నెంబర్ 93 లో విశ్వాసనీయ సమాచారం మేరకు ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా పరిగి పట్టణానికి తరలిస్తున్న టిపర్లను శనివారం ఉదయం టాస్క్ పోర్స్ పోలీసులు సుల్తాన్ పూర్ గేటు సమీపంలో పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసినట్లు దోమ మండల పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలించినట్లయితే చర్యలు తప్పని హెచ్చరించారు.

